
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 10-9-2025 పేజీలు : 12



# ఆత్మహత్యలు వద్దు..

- అనాలోచిత క్షణికావేశం, మానసిక వ్యధతో బలవన్మరణాలు
- ఒక్క క్షణం గడిస్తే నిలుస్తుంది ప్రాణం
- తల్లిదండ్రులకు కడుపుకోత మిగుల్చుతున్న యువత
- నేడు ఆత్మహత్యల నివారణ దినోత్సవం

## ఆత్మ స్థైర్యమే ముద్దు

కరంనగర్ : ఆత్మహత్యలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇంటి యజమాని ఆత్మహత్య చేసుకుంటే ఆ లోటు ఆ కుటుంబంపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇల్లాలిపై బాధ్యతల భారం పడుతోంది. అదేవిధంగా వారి పిల్లల పెంపకంతో పాటు భవిష్యత్తు అంధకారమవుతోంది. క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడిన యువతతో వారి తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుతోంది. వృద్ధాప్యంతో కుమారుడి నీడలో హాయిగా గడుపుదామనుకునే వారి ఆశలు అడియాశలవుతున్నాయి. కుమారులు, కుమార్తె ప్రయోజకులుగా మారి గర్వంగా ఉండాలన్న తల్లిదండ్రులకు తీవ్ర శోకం మిగులుతోంది. ఇలాంటి సంఘటనలు ఇటీవల చోటుచేసుకుంటున్నాయి. ఆత్మహత్య ఆలోచనను దాటేందుకు శ్రమించాల్సి ఉంటుందని, ఆ క్షణం గడిస్తే ప్రాణం నిలుస్తుందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. తమ సమస్యలను సన్నిహితులతో పంచుకుంటే కొంతమేర ఉపశమనం లభిస్తుంది. ఒక్కోసారి సమస్యకు పరిష్కారం కూడా దొరుకుతుంది. ఆత్మహత్య చేసుకునే ఆలోచనను విరమించుకుంటారు. దీంతో వారి ప్రాణాలు నిలుస్తాయని, సమస్యలతో బాధపడే వారు చెప్పే వారి మాటలను సన్నిహితులు కాస్త ఓపిగ్గా వినాలని సూచిస్తున్నారు. వారికి సలహాలు ఇవ్వడంతో పాటు భవిష్యతపై ఆశలు పెంచేలే ప్రయత్నంచేయాలి.

అశ్లీల వీడియోలు వీక్షణం..

## యువతిపై అత్యాచారం

- యువతి అత్యాచార కేసులో నిందితుడు అరెస్ట్
- నిందితుని ఫోన్‌లో అశ్లీల వీడియోలు దర్శనం
- యువత చెడు అలవాట్లకు బానిసలు కావద్దు
- వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

6 లో..





ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

4 లో..

## దాసరి మల్లేష్ నుపరామర్శించినపుట్ట మధు, మిర్యాల రాజీరెడ్డి



**రామగిరి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :**
పని ప్రదేశంలో గాయపడిన ఆర్జీ-3 పరిధిలోని ఓసిపి-2 వర్క్ షాప్ లో పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్ దాసరి మల్లేష్ నీ మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పరామర్శించారు. ఘటన జరిగిన వివరాలను, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు .ఎడమచేతి రెండు వేళ్ళు గాయం కాగా అందులో ఒకటి కొంత భాగం తీసివేశారని మల్లేష్ వివరించగా, ఆరోగ్య పరిస్థితి కుదుట పడేవరకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. వారి వెంట ఆర్జీ-2,3 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, నాగేల్లి సాంబయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, ఈసంపల్లి రమేష్, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయిన్పల్లి శ్రీకాంతరావు, పిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, వివి గౌడ్, చిప్ప సురేష్, బొడ్డు వినయ్, సుద్దాల తిరుపతి, వీరగోని సంతోష్ గౌడ్, శ్రీకాంత్, సురేష్, చిరంజీవి, రమేష్ తదితరులున్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలికి రెండు లక్షల 50 వేల ఎల్ఓసి

### అందజేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9:కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కాంతల సంకీర్తన హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది అనారోగ్య బాధితురాలకి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చోరువా తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల 50 వేల రూపా యలు మంజూరు చేయించారు ఈ ఎల్వోసి చెక్కును మంగళవారం రోజున ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కుటుంబీకుల కు అందజేశారు ఎమ్మెల్యేకుగ్రామస్తులు కుటుంబీకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట సోషల్ మీడియా కన్వీనర్ యామకం

**ఇల్లందకుంట, సెప్టెంబర్09 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు కి చెందిన బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్ ను సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట సోషల్ మీడియా కన్వీనర్ నియామకం చేస్తూ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. గణపతి రాజ్ గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో 2వసారి రాష్ట సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షుడు కి,గౌడ సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు... గీతా వృత్తిదారులకు ఎల్లపుడు అందుబాటులో ఉండి రాష్ట నాయకత్వానికి విధేయుడుగా పాపన్న అందించిన స్ఫూర్తితో రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తానని గణపతిరాజ్ గౌడ్ అన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలు అంగన్ వాడీ కేంద్రాలకు రూ. 10 కోట్ల 60 లక్షల నిధులు

**మంథని, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల మరమ్మతులు , మౌలిక సదుపాయాలు, ఇతర పనులు కోసం రూ. 10 కోట్ల 60 లక్షల నిధులు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించినట్లు మంత్రి కార్యాలయం ప్రకటన మంగళవారం విడుదల చేసింది. పెద్దపెల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, కమాన్ పూర్, రామగిరి, పాలకుర్తి మండలాల్లోని 79 ప్రభుత్వ పాఠశాలలకు రూ. 9 కోట్ల 60 లక్షలు, 48 అంగన్ వాడీ కేంద్రాలకు రూ. 96 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులు మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్ మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రత్యేక మరమ్మతులు , మౌలిక సదుపాయాలు, ఇతర పనులు కోసం ఈ నిధులు వెచ్చించడం జరుగుతుందని,విద్యార్థులకు ఆహ్లాదకరమైన



వాతావరణం, మంచి వసతులు, కంప్యూటర్ ల్యాబ్స్, నాణ్యమైన విద్య అందించేలా మంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## తల్లి మందలించడంతో పురుగుల మందు సేవించిన బాలిక

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి( సెప్టెంబర్ 9):**
ఎల్లారెడ్డిపేట మండలం ధూమాల గ్రామానికి చెందిన మధుమతి పదవ తరగతి చదువుతున్న బాలిక తన తల్లి లలిత పాఠశాలకు వెళ్లడం లేదని మందలించడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది.మంగళవారం ఉదయం ఆమెను ఆసుపత్రికి తరలించారు .చికిత్స పొందుతూ సాయంత్రం మరణించినది .







## ఫోటో ట్రేడ్ ఎక్సపో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## చిగురుమామిడి ఎస్సై సాయి కృష్ణ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**చిగురుమామిడి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఫోటో,వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19నుంచి 21వరకు మూడు రోజులపాటు జరిగే హైదరాబాదులోని నర్సింగ్ లోని ఓం కన్వెన్షన్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,కరీంనగర్ జిల్లా అధ్యక్షులుతుమ్మచందులు పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కూన సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చిగురుమామిడి ఎస్సై సాయికృష్ణ చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ రకాల కెమెరాలు,కొత్త ఉత్పత్తులను ఈ ఎక్స్ పోలో ప్రదర్శిస్తారని చెప్పారు.ప్రతి పల్లె నుండి ఫోటోగ్రాఫర్లు,వీడియో గ్రాఫర్లు వచ్చి ప్రదర్శనను తిలకించి అవసరం ఉన్న కెమెరాలను కొనుగోలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిరి రవి,కరీంనగర్ జిల్లా



అధ్యక్షులు తుమ్మ చందు,ప్రధాన కార్యదర్శి భూమనన్న,కోశాధికారి మధుసూదన్,యూనియన్ మండల గౌరవ సలహాదారుడు మంచికట్ల కనకయ్య,బరిగెల సదానందం,పెనుకుల సురేష్,ప్రధాన కార్యదర్శి మ్యాదర అనిల్ కుమార్,కోశాధికారి మల్యాల వెంకటేష్, బోయిని సంపత్,పెందోట రఘునాథాచారి,మెరుగు శ్రీనివాస్,ముక్కెర శేషు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం జరిగినది గత కొన్ని దశాబ్దాల నుంచి విద్యారంగంలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది విద్యారంగంలో చేసిన ఎనలేని సేవను గుర్తించి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ , పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా ఘనంగా సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వివేకానంద విద్య సంస్థల చైర్మన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ ,డైరెక్టర్ భూసారపురవీందర్ ,డైరెక్టర్ ఉమారాణి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



భూసారపు సాయికిరణ్ వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్ వివేకానంద ఉపాధ్యాయ బృందం, పలు విద్య సంఘాలు అభినందనలు తెలియచెప్పారు.

## సిరిసిల్ల ఆలయ ఈవో రాజన్న కి సన్మానం

### దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు



**ఇల్లందకుంట,సెప్టెంబర్09 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా19 సంవత్సరాలు విధులు నిర్వహించిన గోపగోని రాజన్న కి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.సిరిసిల్ల పోచమ్మ గుడి కి ఈవోగా పదోన్నతి పొంది మొదటిసారిగా ఇల్లందకుంట రామాలయం కి వచ్చిన ఈవో రాజన్న ని పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేసి మెమొంటోను బహూకరించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కృషిచేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు కిషన్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మల్లేష్ ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై డ్రైవర్ ఆత్మహత్య

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 9: (ప్రజా జ్యోతి):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట గ్రామానికి చెందిన వాడెపు జంగయ్య (45) మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జంగయ్య లారీ డ్రైవర్‌గా పని చేసుకుంటూ సంపాదించిన డబ్బంతా మద్యపానంలో ఖర్చు చేసి కుటుంబాన్ని పట్టించుకోవడంలేదని, ఈ విషయంపై తరచూ కుటుంబ సభ్యులతో గొడవలు జరిగేవని సమాచారం. ఈ క్రమంలో మంగళవారం తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామ శివారులోని కొంపెల్లి రామచందర్ రావు పొలంలోని మామిడి చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి భార్య వాడెపు శ్యామల పోలీసులకు ఫిర్యాదు చేయగా, భర్త మరణంపై ఎలాంటి అనుమానం లేదని తెలిపారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.



## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 9:** ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీ గమాట్లాడుతూ... తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్ స్పెక్టర్లు, సీపీఓ సూపరిండెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.



## తెలంగాణ భాష, యాస, సంస్కృతి కోసం కాళోజీ కృషి

**జమ్మికుంట,సెప్టెంబర్09 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ అధ్యాపకులతో కలసి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. కాళోజీ మహోన్నత వ్యక్తిత్వం కలవాడని, తెలంగాణ భాష, యాస, సంస్కృతి కోసం నిరంతరం పాటు పడ్డారని అన్నారు. కాళోజీ కవితలను ఉదహరిస్తూ కాళోజీ వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు వివరించారు.. ముఖ్య అతిథి గా విచ్చేసిన మల్లారెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక వికాసంలో తెలంగాణ-తెలుగు భాషా సాహిత్యాల పాత్ర అనే అంశంపై తెలంగాణ భాషా సాహిత్యం ప్రాముఖ్యతను గురించి వివరించారు. కాళోజీ కవితలను ఉదహరిస్తూ కాళోజీ వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు వివరించారు. కాళోజీ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని సూచించారు. అనంతరం మల్లారెడ్డిని అధ్యాపకులు, అధ్యాకేతర సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో




తెలుగు విభాగాధిపతి డా, ఎం శ్యామల, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదెలు, కుమార్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా, రాజేంద్ర ,స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డాక్టర్ గణేష్ , ఉమా కిరణ్ , మాధవి , రాజ్ కుమార్ , కిరణ్ కుమార్ , డా. ఎంబాడి రవి, శ్రీనివాస్ రెడ్డి , రవీందర్ , శ్రీనివాస్ , సుష్మ, రవిప్రకాష్ , డాక్టర్ స్వప్న, అరుణ్ కుమార్ , రమేష్ , శివకృష్ణ, సాయి, ప్రశాంత్ , తిరుపతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

**ఇల్లందకుంట,సెప్టెంబర్ 09( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడాపోటీలు సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు.. ఈ క్రీడా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఇల్లందకుంట ప్రత్యేక అధికారి కాశి రెడ్డి, జమ్మికుంట పట్టణ సిఐ లక్ష్మీనారాయణ, తహశీల్దార్ రాజమల్లు, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, ఇల్లందకుంట మెడికల్ ఆఫీసర్ తులసీదాసు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండర్ 14 అండర్ 17 బాలబాలికలకు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహిస్తాయినట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ తెలిపారు..అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా క్రీడలకు పంపిస్తామని ఎస్ జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ మండల ఎస్జిఎఫ్ సెక్రెటరీ సత్యనారాయణ, ఫిసికల్ డైరెక్టర్ ఉమాదేవి, రమేష్, సంపత్, కేజీబీవీ పి ఈ టి రజిత, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల తాసిల్దార్ గా బోయిని రామచందర్ నియామకం

**ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 9):** ముస్తాబాద్ మండల తాసిల్దారుగా బోయిని రామచంద్రం విధుల్లో చేరారు.రామచంద్ర గతంలో ఎల్లారెడ్డిపేట తాసిల్దారుగా బాధ్యతలు నిర్వహించి సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి సెక్షన్ లో విధులు నిర్వహించిన అనంతరం ముస్తాబాద్ తాసిల్దారిగా విధుల్లో చేరారు .మండల ప్రజలకు రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వచ్చి పరిష్కరించుకోవాలని మండల ప్రజలను తాసిల్దార్ బోయిని రామచంద్రం కోరారు.



## రైతులకు యూరియా బస్తాలు అందించడం లేదని టిఆర్ఎస్ రాస్తారోకో

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 9:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో గల రైతులకు యూరియా అందించాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసిరోడ్డుపై రాస్తారోకో చేపట్టి మంగళవారం మంగళవారం రోజున నిరసన వ్యక్తం చేశారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రైతులు యూరియా లేక అన్నము రామచంద్రాన్ని అనుమతిస్తుంటే ప్రభుత్వం ముద్దు నిదుర పోతుందని విమర్శించారు యూరియా వస్తారు ఇప్పటికైనా అం దియ్యకుంటే గ్రామ గ్రామాన రైతులతో ఉద్యమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు సంఘటన పోలీసులు వచ్చి నిరసనను శాంతింప చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ సంపత్ కుమార్



మాజీ ఎంపీటీసీలు సువర్ణ రామచంద్రం బొలమల్ల కౌసల్య శంకర్ మాజీ సర్పంచులు బైరం రమేష్ జక్కు రవీందర్ బుర్ర సదానందం గౌడ్ టిఆర్ఎస్ నాయకులు కొట్టే రవి కొల్లూరి రాజమల్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లడక్ ప్రాంతంలోని ఎత్తైన శిఖరం మౌంట్ కియాగర్‌రి అధిరోహించనున్న పర్వతారోహకుడు లంకల మహిపాల్ రెడ్డి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 09:** లడక్ ప్రాంతంలోని ఎత్తైన శిఖరం మౌంట్ కియాగర్ రి పర్వతాన్ని పెద్దపల్లి జిల్లాకు చెందిన పర్వతారోహకుడు లంకల మహిపాల్ రెడ్డి అధిరోహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెంటినరీ కాలనీ పెద్దపెల్లి జిల్లాకు చెందిన మహిపాల్ రెడ్డి ఇదివరకే జాతీయంగా అంతర్జాతీయంగా 12 పర్వతాలను అధిరోహించారని , మహిపాల్ రెడ్డి ఇప్పుడు లడఖ్ లోని మౌంట్ కియాగర్ 6100 మీ (20026 అడుగులు) పర్వతాన్ని అధిరోహించనున్నారని , ఈ పర్వతారోహణకు దేశంలోని పలు రాష్ట్రాల నుండి 16 మంది పర్వతారోహకులు బయలుదేరనున్నారు అందులో తెలంగాణకు చెందిన లెంకల మహిపాల్ రెడ్డి ఒక్కరే ఉన్నారని అన్నారు .దాదాపు 7 రోజుల పాటు జరిగే ఈ ప్రయాణంలో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై సే నో టు డ్రగ్స్,అనే పెద్దపెల్లి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ రాష్ట్ర లోగో కలిగిన త్రివర్ణ పతాకం కలిగిన బ్యానర్ ని ప్రదర్శిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సే నో టు డ్రగ్స్ బ్యానర్ ని రిలీజ్ చేశారు. యువత మత్తుపదార్థాలకు మాదకద్రవ్యాలకు బానిసలు కాకూడదని క్రీడల పట్ల ఆసక్తి చూపించి జిల్లాకు రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని డ్రగ్స్ కు వ్యతిరేకంగా మహిపాల్ రెడ్డి చేసే ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రశంసించారు. అనంతరం జిల్లాస్థాయిలో ఎయిర్ రైఫిల్ షూటింగ్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన జిల్లా




కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనపరిచిన పెద్దపెల్లి జిల్లాకు చెందిన సాత్విక్, షానాజ్, అనుపమ కలెక్టర్ అభినందించడం జరిగింది .ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తూ పెద్దపెల్లి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులను క్రీడలలో తీర్చిదిద్దిన కోచులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.

**విద్యార్థుల వివరాలు:** 1) పేరు: అన్నారా షహనాజ్ఆట: రాఫెల్గ్రామం: రామగుండంమండలం: రామగుండంజిల్లా : పెద్దపల్లి2)పేరు: దీకొండ సాథ్వికతండ్రి: దీకొండ తిరుపతిఆట: ఆర్చేరీగ్రామం: గాగ్రెపల్లిమండలం: సుల్తానాబాద్జిల్లా : పెద్దపల్లి 3) సానికొమ్ము అనుపమతండ్రి: సానికొమ్ము వెంకటఆట: రాఫెల్ షూటింగ్గ్రామం: గగ్రెపల్లిమండలం: సుల్తానాబాద్జిల్లా : పెద్దపల్లిఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**ధర్మారం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 09:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పత్తిపాక గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడి సెంటర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మల్లాపూర్ లోని సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్, బంజేరుపల్లి లోని ప్రాథమిక పాఠశాల, లంబాడి తండా లోని ప్రాథమిక పాఠశాల, ధర్మారం గెస్ట్ హౌస్, తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం, నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పత్తిపాక ఉన్నత పాఠశాలలో ర్యాంపు, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. మల్లాపూర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు వంట గది సెక్షన్ , డార్మెంటరీ మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లంబాడితండా (బి) ప్రాథమిక పాఠశాలలో ప్రహరి గోడ నిర్మాణానికి కలెక్టర్ నిధులు మంజూరు చేశారు. ధర్మారం మండలంలో ఉన్న పంచాయతీ రాజ్ అతిథి గృహం మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయం పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండ్ చేయాలని, లబ్దిదారులు ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, నిరుపేదలకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయలు ముందస్తు రుణం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ధర్మారం మండలంలో కోటి 56 లక్షల ఎంతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను పరిశీలించి పనులు 40 రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ధర్మారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి రమేష్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయునిగా అబ్బు కేశవరెడ్డి



**రామగిరి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** సెంటనరీ కాలనీలోని ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి గత 35 సంవత్సరాలుగా విద్యార్థినీ,విద్యార్థులకు విద్యా బోధనలను అందిస్తున్నందుకు గాను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావటం జరిగింది. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు – 2025లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన అబ్బు కేశవరెడ్డినీ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవిలు శాలువాతో సత్కరించి, అవార్డును బహుకరించారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా అబ్బూ కేశవరెడ్డి ఎంపిక పట్ల టీఆర్ఎస్ఎంఏ జిల్లా నాయకులు యాదగిరి శేకర్ రావు, బుచ్చిరెడ్డి సంజీవ్, అల్లంకి శ్రీనివాస్, విజయనంద్, పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్ రావు , ఉపాధ్యాయులు రవీందర్, వీరాజు, దేవదాసు మరియు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళ భద్రతకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మహిళల భద్రత పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్-09:** మహిళ భద్రతకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళల భద్రత పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం జిల్లాలో పనిచేస్తున్న సఖి సెంటర్, భరోసా సెంటర్, మహిళా పోలీస్ స్టేషన్లు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భరోసా సెంటర్ కు వచ్చే పోక్సో కేసులను తప్పకుండా సఖి కేంద్రం దృష్టికి తీసుకొని వచ్చి బాధిత మైనర్ బాలికలకు అవసరమైన అన్ని రక్షణ చర్యలు కల్పించాలని ఆయన కోరారు. సఖి సెంటర్ కు, పోలీస్ స్టేషన్ కు ఎక్కువ శాతం గృహ హింస కేసులు వస్తున్నాయని, కాబట్టి మహిళా పోలీస్ స్టేషన్, సఖి కేంద్రం ఒకే విధమైన కేసులు పర్యవేక్షించే ఎప్పుడూ కలిసి పని చేయాలని కలెక్టర్ కోరారు. మహిళా పోలీస్ స్టేషన్ లో ఇద్దరు పోలీసు అధికారులు ఎక్కువ కేసులు డీల్ చేయడం కష్టమని సఖి సెంటర్లు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే కేసులలో సఖీ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని, ప్రతి కేసును ఆరు నెలలపాటు ఫాలో అప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెల అన్ని వింగులు సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, బాధిత మహిళలకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లో మహిళలకు సంబంధించి నమోదయ్యే ఎఫ్ ఐ ఆర్ వివరాలు భరోసా వారి నుండి సేకరించి బాలల రక్షణ విభాగం కు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఏసీబీ కృష్ణ, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



# బీసీ నాయకుడిని లక్ష్యంగా చేసిందా అధిష్టానం?

## కాంగ్రెస్‌లో వివక్షపై ఉత్కంఠ

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్09 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, పార్టీ అంతర్గతంగా అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. బీసీ వర్గానికి చెందిన నాయకుడు, కరీంనగర్ ఇన్చార్జ్‌గా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి పురుమళ్ళ శ్రీనివాస్ వ్యక్తం చేసిన ఆవేదనను పార్టీ తగినట్లుగా చూడకుండా, కేవలం ఆయన బీసీ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సస్పెండ్ చేయడం వివాదాస్పదంగా మారింది.



**సస్పెండ్ చర్యకు వ్యతిరేకంగా బీసీ వర్గంలో ఆగ్రహం**

పురుమళ్ళ శ్రీనివాస్ ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ఎదిగిన నాయకుడు. వార్డు మెంబర్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, ఉపసర్పంచ్, సర్పంచ్‌గా మూడు సార్లు పనిచేసి, జడ్పిటిసిగా సేవలందించారు. ప్రజల మద్దతుతో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయనపై చేపట్టిన క్రమశిక్షణ చర్యలు, బీసీ వర్గానికి తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి.ఆయన వ్యక్తం చేసిన సమస్యలు %-% గ్రామ స్థాయిలో పనిచేసిన నాయకుడిగా బీసీ వర్గానికి ఎదురవుతున్న అసమానతలను, రాజకీయంగా వెనుకబాటుతనాన్ని, పార్టీ అంతర్గతంగా ఉన్న విభేదాలను వెలుగులోకి తేవడమే తప్ప, పార్టీలో శాంతిని భంగం చేయాలనే ఉద్దేశం లేదని ఆయన అనుచరులు చెబుతున్నారు.

**ఇతర నాయకులపై చర్యలేవీ?**

అయితే, మరోవైపు వెలిచాల రాజేంద్ర రావు వంటి అగ్రకులానికి చెందిన నాయకుడు, జిల్లా అధ్యక్షుడు కవంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు బొమ్మ మహేష్ ఫోటోలతో ఎటువంటి ప్రోటోకాల్ పాటించకుండా, కరీంనగర్ వ్యాప్తంగా అనేక బ్యానర్లు ఏర్పాటు చేసినా, పార్టీ నుంచి ఎటువంటి శిక్షాత్మక చర్యలు తీసుకోలేదు.

ఇలాంటి వైఖరిపై పార్టీ అంతర్గతంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇస్తూనే, మరోవైపు అగ్రకుల నాయకులకు ప్రత్యేకంగా మద్దతు ఇచ్చి, బీసీ నాయకత్వాన్ని ఉపేక్షించడం రాజకీయంగా సరైనదేనా అనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది.

**అధిష్టానం స్పందించకపోవడంపై సందేహాలు**

సస్పెండ్ చేసిన నాటి నుంచి ఇప్పటివరకు నాలుగు నెలలు గడిచినా, అధిష్టానం ఈ విషయంపై చొరవ చూపకపోవడం పార్టీపై అనుమానాలు పెంచుతోంది. ఈ విషయం పార్టీ నాయకత్వానికి చేరిందా? లేక మధ్యలో ఉన్న నాయకుల ప్రభావంతో ఇదే పరిస్థితి కొనసాగుతోందా? అనే ప్రశ్నలు అడిగే వారున్నారు. పార్టీని ప్రజలకు దగ్గర చేయాల్సిన సమయంలో, ప్రజల మద్దతుతో ఎదిగిన నాయకుడిని అసంతృప్తికి గురిచేయడం ద్వారా పార్టీకి దీర్ఘకాలిక నష్టం కలిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**సామాజిక సమతుల్యతపై ప్రభావం**

ఈ సంఘటనను కేవలం వ్యక్తిగత వివాదంగా కాకుండా, సామాజిక సమతుల్యతకు సంబంధించిన సంకేతంగా కూడా చూడవచ్చు. బీసీ వర్గానికి చెందిన నాయకులను ఎదగనివ్వకుండా అడ్డుకునే ప్రయత్నంగా, ఇది వ్యతిరేకంగా వ్యాపిస్తే, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే అవకాశం ఉంది. ప్రజల మధ్య అసంతృప్తిని పెంచే అవకాశం ఉన్నందున, సమగ్రంగా విచారణ జరిపి, సరైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది.

# ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ప్రారంభించిన కలెక్టర్

**- మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 9: ( ప్రజాజ్యోతి)** ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో తేజశ్రీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు , విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్,ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేసు న్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు,



ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితం అంకితం చేసిన కాళోజి

**చొప్పదండి, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):** చొప్పదండి తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పి. నవీన్ కుమార్ మాట్లాడుతూ కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజామనిషి అని పేర్కొన్నారు. తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో రగిలించిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాస్, ఆర్.ఐ లు త్రిపాల్ ,రషీద్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతుల పడిగాపులు

**ఆందోళనలో అన్నదాతలు**

**కోనరావుపేట: సెప్టెంబర్.09(ప్రజా జ్యోతి)**



యూరియా కోసం రైతులు పొద్దంతా పడి గాపులు కాసిన ఒక్క బస్తా కూడా ఇవ్వక పోవడంతో ఆందోళన తో వెనుతిరిగి వెళ్లారు. కోనరావుపేట మండల కేంద్రంలోని గ్రోమోర్, రైతుసంఘం, ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపులకు యూరియా లోడ్లు రావడంతో రైతులు ఉదయం 8 గంటలకే గ్రోమోర్ షాప్ వద్ద క్యూలైన్లు కట్టారు. గ్రోమోర్ షాప్ కు 250 బస్తాలు రాగా సుమారు 500 మంది క్యూ కట్టారు.సాయంత్రం వరకు చూసి రైతుకు ఒక్క బస్తా పంపిణీ చేయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో పంపిణీ నిలిపివేశారు.. యూరియా లేక పంటలు ఎర్రబడి తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందించాలని రైతులు డిమాండ్ చేశారు.

## మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9**



కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్ ను తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంగళవారం రోజున కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా టిప్పర్, లారీ పట్టివేత కేసు నమోదు

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 9:(ప్రజా జ్యోతి)**



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్, లారీని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు.. మంగళవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో ఎస్ఐ తన సిబ్బందితో తంగళ్ళపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామ శివారు వద్ద ఒక ఇసుక టిప్పర్ (టీఎస్ 19 టీ 6899, ఒక ఇసుక లారీ (టీజీ 02 టీ 1259) లలో సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో పట్టుకొని తనిఖీ చేశారు. డ్రైవర్లు కరీంనగర్ చెందిన బానోతు వెంకటేష్, తాండ్ర సంపత్ ల వద్ద ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి పర్మిషన్ పేపర్ లేనందున వెంటనే రెండు ఇసుక బండ్లను సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు. డ్రైవర్లు, ఓనర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## సైనిక్ పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలు

**చొప్పదండి, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో మంగళవారం ప్రముఖ కవి కాలోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ జి కాళహస్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నారాయణ రావు ప్రముఖ సంఘసంస్కర్తయని, తెలంగాణ వైతాళికుడు అని కొనియాడారు. కాగా కరీంనగర్ లో జరిగిన సబ్ జూనియర్, జూనియర్ యోగ పోటీలలో సైనిక్ స్కూల్ విద్యార్థి జీ.మాన్వితరామ్ పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్-09: (ప్రజాజ్యోతి)** పాడి గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పాల్గొన్నారు.కాళోజీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులంలో సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 19 మంది లబ్ధిదారులకు 38 గేదెలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఒక్కో కేంద్ర ద్వారా దాదాపు 12 లీటరు పాలు వస్తాయని , రోజుకు ఒక్కో గేదె పై 1000 రూపాయల పైగా సంపాదించే అవకాశం ఉందని అన్నారు.గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న కుటుంబాలు పేదరికం నుంచి బయటపడే ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రతి లబ్ధిదారులకు రెండు గేదెలను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రోజుకు 2000 వరకు సంపాదించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. పాడి రైతులు స్వయంగా వెళ్లి గేదెలను కొనుగోలు చేసి తీసుకుని రావడం జరిగిందని అన్నారు. గేదెల కోసం అవసరం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు . ప్రతి లబ్ధిదారుడికి గేదె ఆరోగ్యం ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ కరపత్రం అందించాలని కలెక్టర్ సూచించారు. పాడి గేదెల ఆరోగ్యం పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలని, వెటర్నరీ డాక్టర్ల సూచనలు సూచన తప్పకుండా పాటించాలని , నాణ్యమైన దాన పశువులకు అందజేయాలని కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులను ఆదుకోవడానికి మంచి విద్య అందించడంతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. పేద వర్గాలు చదువుకునే గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మెటిక్ చార్జిలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. గతం కంటే రెట్టింపుగా విదేశీ విద్యకు రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేస్తుందని, గత సంవత్సరం 500 మంది వరకు దళిత వర్గాల బిడ్డలకు విదేశాలలో చదువుకునేందుకు 20 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ద్వారా దళిత వర్గాల విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పనకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో క్యాబినెట్ లో నలుగురు దళిత వర్గాలకు చెందిన నాయకులకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ క్రింద మన సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందని, సిరిసిల్ల జిల్లాలో మానవతా దృక్పథంతో ఆలోచిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే కలెక్టర్ ఉండటం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రజలకు సేవలు అందిస్తున్న కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు.యూరియా సమస్యను చాకచక్యంగా పరిష్కరించడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషిస్తున్నారని , ఇంటి పెద్ద లాగా జిల్లా కలెక్టర్ పని చేస్తున్నారని అన్నారు.బోయిన్పల్లి మండలంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి పాడి గేదెలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పంటలు పెరిగితే పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని అన్నారు. ముందుగా 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం కుదురుపాక లోని పశు వైద్యశాల ఉపకేంద్రాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్లీల వీడియోలు వీక్షణం..యువతిపై అత్యాచారం

**- యువతి అత్యాచార కేసులో నిందితుడు అరెస్ట్**

**- నిందితుని ఫోన్ లో అశ్లీల వీడియోలు దర్శనం - యువత చెడు అలవాట్లకు బానిసలు కావద్దు**

**- వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 09,ప్రజాజ్యోతి:** ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన యువతిని అత్యాచారం చేసి పరారీలో ఉన్న నిందితుడుని కరీంనగర్ త్రి టౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు,ఈ నెల 6న జ్వరంతో బాధపడుతున్న యువతిని చికిత్స కోసం తన తల్లిదండ్రులు కరీంనగర్ లోని దీపిక హాస్పిటల్ లో అడ్మిట్ చేయించారు.అదే హాస్పిటల్ లో కాంపౌండర్గా విదులు నిర్వహిస్తున్న మహారాష్ట్ర రాష్ట్రా,గడ్చిరోలి జిల్లా లక్ష్మీదేవి పేట చెందిన దక్షన్ మూర్తి (23) అనే వ్యక్తి రాత్రి డ్యూటీలో ఉన్నాడు,ఆసుపత్రిలో బెడ్ పై ఉన్న సదరు యువతిపై కన్నేసిన నిందితుడు అశ్లీల వీడియోలు చూస్తూ మద్యం సేవించి బాధితురాలికి మత్తు మందు ఇంజక్షన్ ఇచ్చాడు, ఆమె మత్తులోకి వెళ్ళిన తర్వాత అత్యాచారం జరిపాడు.ఈ విషయం బాదితురాలు తన తండ్రికి తెలిపగా ఆయన త్రి టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు, ఫిర్యాదు స్వీకరించిన త్రీ టౌన్ సిఐ జాన్ రెడ్డి విచారణ చేపట్టి సీసీ కెమెరాల ద్వారా నిందితున్నీ కనిపెట్టి అరెస్ట్ చేశారు,నిందితుడు తరచూ అశ్లీల వెబ్ సైట్లను చూసేవాడని మద్యం మత్తులో విధులకు హాజరు కావడంతో గతంలో పలు ఆసుపత్రుల నుంచి తొలగించినట్లు తెలిసింది ,దర్యాప్తులో భాగంగా హాస్పిటల్ యాజమాన్యం అనుసరిస్తున్న నియమాలు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఉన్నచో సంబంధిత అధికారులకు నివేదిక పంపి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా జాగ్రత పడాలని సీపీ కోరారు,ఈ సమావేశంలో ఏసీపీ వెంకట స్వామి,త్రీటౌన్ సిఐ జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# చేనేత కార్మికుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం

**జమ్మికుంట, సెప్టెంబర్09 (ప్రజాజ్యోతి):**





జమ్మికుంట పట్టణంలోని షత్రంజి చేనేత సంఘంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాది కారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.. షత్రంజి చేనేత సంఘంలో గల 115మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, ఎన్ సి డి పరీక్షలు నిర్వహించారు.. డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శిబిరాన్ని సందర్శించి చేనేత కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ పై అవగాహన కల్పించారు. బీపీ, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని అన్నారు. ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని, ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం,శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రాలలో జరుగుతుందని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వరుణ, డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్ షత్రంజి చేనేత సంఘం అధ్యక్షుడు ఉడుత రమేష్, సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నరేందర్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు మంజుల, రజిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువుకు ప్రభుత్వం ఆర్థిక భరోసా

**లక్ష రూపాయల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని తల్లిదండ్రులు**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -09 (ప్రజా జ్యోతి)**



పేద విద్యార్థిని చదువుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది, చదువు మధ్యలో ఆగిపోకుండా కళాశాలలో చెల్లించాల్సిన ఫీజు కోసం ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడోజు ఆశ్రిత హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు కళాశాలలో బీటెక్ మూడవ తరగతి చదువుతుంది. కళాశాలలో ఫీజు చెల్లించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని, ఆర్థిక సహాయం చేయాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించింది. స్పందించిన ప్రభుత్వం తగిన సహాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆశ్రిత తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించి, లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన జిల్లా కలెక్టర్ కు ఆశ్రిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)**



జ్వరాల నియంత్రణలో భాగంగా డ్రై డే భాగంగా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. రుద్రంగి మండలంలోని మానాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును గాయదీ గుట్ట తండా, రుద్రంగి, రుద్రంగి 1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో జరుగుతున్న డ్రై డే కార్యక్రమంను తనిఖీ నిర్వహించి, లార్వాలు గల నీటి తొట్టెలను తొలగించడం, ఆంటీ లార్వా నియంత్రణలోఅబేట్, ఆయిల్ బాల్స్ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో చల్లించవలసిందిగా సిబ్బందికి సూచిస్తూ, జ్వరం వచ్చిన వెంటనే రక్తపరీక్షలు చేసి చికిత్స అందించవలసిందిగా, కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై లక్ష్యాలు సాధించవలసిందిగా రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి ది శా నిర్దేశించినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సంపత్ కుమార్, మానాల వైద్యాధికారి డాక్టర్ రేఖ మరియు %మీనాా% లు, నవీన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కూతురి జన్మదినం సందర్భంగా యాచకులకు బట్టల పంపిణీ

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)**



సుల్తానాబాద్ మండల కేంద్రంలో యాచకులకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కూతురు హాసిని గౌడ్ 10వ జన్మదినం సందర్భంగా 20 నుండి 25 మందికి యాచకులకు మహిళలకు చీరలు, పురుషులకు పాయింట్ షర్ట్ ఇవ్వడం జరిగింది. గత 12 సంవత్సరాలుగా కుటుంబ సభ్యుల జన్మదిన సందర్భంగా, అనాధాశ్రమాల్లో వృద్ధాశ్రమాల్లో మానసిక వికలాంగుల ఆశ్రమాల్లో వస్త్ర దానం చేస్తున్నట్లు, అన్నదానం చేస్తున్నట్లు, నిరుపేదలకు వస్త్రాలు దుప్పట్లు పంపిణీ చేస్తూ, గత ఆరు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా చలివేంద్రాలు నిర్వహిస్తూ, నిరుపేదలకు ఇప్పటికి 226 పెళ్లికానుకలు బీరువాలు ఇవ్వడం జరిగిందని, హాస్పిటలైజ్ అయిన వారికి నిత్యవసర సరుకులు, చనిపోయిన నిరుపేదలకి నిత్యవసర సరుకులు, హాస్పిటల్స్ లో ఉన్న నిరుపేదలకి డిస్కౌంట్లు ఇప్పించడం, ఆపద ఉన్న ప్రతి చోట అన్ని రకాలుగా సేవలు అందిస్తున్నట్లు, ఎల్లప్పుడూ మా సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజుకుమార్, సరేష్, దేశెట్టి రమేష్ రమాకాంత్, వినయ్, అంజి,రాజు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్, మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన

**చొప్పదండి, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి):**




చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తాలో మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల ఫుడ్ ఫెస్టివల్, మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. వీధి విక్రయదారులు, మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన వంటకాలు తినుబండాలను ప్రదర్శించారు. స్వచ్ఛత పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం స్వచ్ఛత తడి- పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ రెడ్డి, నాయబ్ తాహసిల్దార్ శ్రీనివాస్,మెప్మ జిల్లా మిషన్ కోఆర్డినేటర్ మేడి శ్రీవాణి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి చిత్రపటానికి పోలీస్ కమిషనర్ నివాళులు

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 09,ప్రజాజ్యోతి:**




మంగళవారం తెలంగాణ ప్రజాకవి,పద్మవిభూషణ్ గ్రహీత కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని కాళోజి చిత్రపటానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం నివాళులర్పించారు,ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాళోజి చేసిన కృషిని, నిజాంకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటాలను కొనియాడారు.ఆయన గొప్ప ప్రజాకవి మాత్రమే కాకుండా, ప్రజల పక్షాన నిలబడిన ఒక ఉద్యమకారుడని అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిం దని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటర మణ,భీం రావు,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్ (అడ్మిన్), శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్)తో పాటు మినిస్టీరియల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రపతి.. గవర్నర్‌లు స్పందించి ప్రభుత్వాన్ని రీకాల్ చేయాలి

- మూసినది నీళ్ల శంకుస్థాపనలో సీఎం మాటలు అవివేకానికే నిదర్శనం
- సీఎంను, మంత్రులను పిచ్చి ఆస్పత్రికి పంపించాలని కోరుతున్నా,ప్రాజెక్టులను పూర్తి చేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్‌దే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్




**మంథని, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ వ్యవహారంపై భారత రాష్ట్రపతి, గవర్నర్ లు స్పందించి ఈ ప్రభుత్వాన్ని రీకాల్ చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధూకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ వ్యాప్తంగా తిరిగి మనకు అందించిన ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గం అపహాస్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 23 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్టడం, ఓర్రడం తప్ప ఏ ఒక్క మంచి మాట మాట్లాడడం లేదని, రాష్ట్రాన్ని ముందుకు నడిపించాల్సిన ముఖ్యమంత్రి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో పిచ్చికూతలు చూస్తుంటే ఊరుకోలేక ఈ సమాజం కోసం ఆలోచించే వ్యక్తిగా మాట్లాడాల్సి వస్తుందన్నారు. హైదరాబాద్ కు ఎల్లంపల్లి గోదావరి ద్వారా మూసినది నీళ్లు అందించేందుకు శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు ఆయన వివేకానికే నిదర్శనమన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది శ్రీపాదరావు అని, కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోయిందంటూ మాట్లాడారని అసలు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పై సీఎంకు అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. 2004లో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పనులు ప్రారంభిస్తే 2016లో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తి చేశారు అని గుర్తు చేశారు. 1999లో ఏప్రిల్ 13న శ్రీపాదరావు మృతి చెందారని అయితే ప్రాజెక్టును ఆయన ఎలా కట్టారో చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాట్లాడే సమయంలో పక్కనే ఉన్న చదువుకున్న మంత్రికి అది శ్రీపాదరావు కట్టించలేదని కూడా తెలియదా అన్నారు. ముఖ్యమంత్రి తో పాటు మంత్రివర్గంలో ఉన్న వారికి తెలివి లేదని తేలిందని మధు ఆరోపించారు. ఆనాడు ఎల్లంపల్లిని పూర్తి చేసిన హైదరాబాద్‌కు నీళ్లు తీసుకుపోయేవాళ్లు కాదని, మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకుని జేబులు నింపుకున్నారని, ఊర్లమీద పైపులు వేయడం తప్ప ఏమీ చేయలేదన్నారు. ఆనాడే జలయజ్ఞం ధనయజ్ఞమని ఊరూర ప్రచారం జరిగిందన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని పదే పదే అంటున్న ముఖ్యమంత్రి ఇక్కడి వచ్చి చూస్తారా అని సవాల్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీవద్దకు వచ్చి ఏం డ్యామేజ్ అయిందో చూపించాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఆనాడు కేసీఆర్ ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేశారని, నందిమేడారం గాయత్రీపంపుహౌజ్ పూర్తి చేసి అక్కడి నుంచి మిడ్ మానేరు, కొండపోచమ్మ, రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్‌లను ఎస్సారెస్పీ వరద కాలువలో కలిపిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన ఇప్పటి వరకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, గొప్ప ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని, రూ. 5 వందల బోనస్ ఇవ్వాల్సి వస్తుందోనని యూరియా కొరత సృష్టించారని ఆయన ఆరోపించారు. సంవిధాన్ బచావ్ అని అంటూ దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ తెలంగాణాపై దృష్టిపెట్టాలన్నారు. సమాజం తిరుగబడకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లు తెరిచి మంచిగా మాట్లాడాలని, పక్కన తెలివికల వారిని కూర్చోబెట్టుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని పాలకులకు పాలన చేతకాకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.

# ఆన్లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల , జూలై-26:** ఆన్ లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బోయిన్ పల్లి మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మాడల్ స్కూల్ లో



విద్యార్థులకు ఫ్యాన్లు లేవని తెలుపగ వెంటనే 50 ఫ్యాన్లు మంజూరు చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తాసిల్దార్ ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### కేడీసీసీ బ్యాంక్ జిల్లా వైస్ చైర్మన్ పింగళి రమేష్...



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం లోకి ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రవాహం పెరగడంతో మంగళవారం సాయంత్రం ఎల్ ఎం డి డాన్ గేట్లను అధికారులు తెరుచారని, దీంతో జిల్లాలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఎల్ఎండి గేట్లను ఎత్తివేసి కిందకు అధికారులు ప్రజాప్రతినిధులు నీళ్లు విడుదల చేయనున్నారని దీంతో మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వీణవంక జమ్మికుంట మండల ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులు చాపల వేటకు వెళ్ళొద్దని రైతులు పొలాలకు నీళ్లు పెట్టడానికి రాత్రి సమయంలో వెళ్లడం శ్రేయస్కరం కాదని తెలిపారు. వీలైనంతవరకు రైతుల తమ మోటార్లను మానేరు నుండి తీసుకొని జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులకు సూచించారు. పశువుల కాపర్లు గొర్ల కాపర్లు మానేరు లోకి వెళ్లకూడదని ఏ క్షణానైనా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పేద విద్యార్థిని చదువుకు ప్రభుత్వం ఆర్థిక భరోసా

**లక్ష రూపాయల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని తల్లిదండ్రులు**

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 9: (ప్రజా జ్యోతి)** పేద విద్యార్థిని చదువుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది, చదువు మధ్యలో ఆగిపోకుండా కళాశాలలో చెల్లించాల్సిన ఫీజు కోసం ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడోజు ఆశ్రిత హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు కళాశాలలో బీటెక్ మూడవ తరగతి చదువుతుంది. కళాశాలలో ఫీజు చెల్లించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని, ఆర్థిక సహాయం చేయాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించింది. స్పందించిన ప్రభుత్వం తగిన సహాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆశ్రిత తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల చెక్కును



అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించి, లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన జిల్లా కలెక్టర్ కు ఆశ్రిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# టిఎల్ఎఫ్ ఆర్ పిగా తొలగింపు అన్యాయం

**- మంథని మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయింపు**



**మంథని, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):** మంథని మెప్మా టిఎల్ఎఫ్ ఆర్ పిగా పనిచేస్తున్న తనను అక్రమంగా తొలగింపు అన్యాయం అని పూసాల రజిత మహిళా సభ్యులతో కలిసి మంథని మున్సిపల్ కార్యాలయము ఎదుట మంగళవారం బైఠాయించి ధర్నా నిర్వహించారు. మెప్మా సీఈవో బంధం లావణ్య తనను అక్రమ తొలగింపును నిరసిస్తూ బైఠాయించినట్లు రజిత తెలిపారు. మంథని మెప్మాలో గత ఐదు సంవత్సరాలుగా టిఎల్ఎఫ్ ఆర్ పి గా నిస్వార్థంగా పనిచేస్తున్నా తనను అక్రమంగా ఎలాంటి సమాచారం లేకుండా తొలగించడం అన్యాయమన్నారు. తనను ఆర్పిగా నియమి స్తామని చెప్పి తొలగించడం అన్యాయమని అన్నారు. ఐదు సంవత్సరాలుగా పనిచేసిన తనను కాదని కొత్తవారికి అవకాశం ఇవ్వడం సరికాదని అన్నారు. సర్వే తో పాటు ఆడిట్ రికార్డులను రాయించుకొని తీరా తప్పించడం బాధాకరమన్నారు. మద్దతుగా పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ... మెప్మా సీఈఓ వెంటనే స్పందించి పునరాలోచన చేసి పూసల రజిత కుటుంబం రోడ్డున పడకుండా ఆమెను విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని లేని పక్షంలో ఆమెకు న్యాయం జరిగే వరకు సిఐటియు పక్షాన పోరాడుతామని అన్నారు.

# శక్తివంతంగా ఎదుగుతున్న మహిళా సంఘాలు

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి):**



మహిళలు మహారాణులని మహిళా సంఘాల మహిళలు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా గత మూడు రోజులుగా మహిళలు తాము తీసుకున్న రుణాల ద్వారా తాము ఏ విధంగా ఉపాధి పొందుతున్నామనీ, తెలిపేందుకు గాను స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గత మూడు రోజులుగా తాము స్వయంగా చేతులతో తయారుచేసిన వివిధ రకాల వస్తువులను విక్రయి ంచారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి ఇంట్లో వంటలు ఏ విధంగా తయారు చేస్తాము అదే రీతిలో తయారుచేసి విక్రయించారు. అంతేకాకుండా ఎంబ్రాయిడరీ తమ చేతులతో తయారుచేసిన వివిధ రకాల బ్లౌజులను విక్రయించారు. అంతేకాకుండా వీధి వ్యాపారాల ద్వారా కూడా వస్తువులను విక్రయించడాన్ని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించి అభినందించారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న కార్యక్రమం సంతృప్తిగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో మెప్మాసీఓ సరస్వతి తోపాటు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**గోదావరిఖని , సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి కార్పొరేషన్ అరుణ శ్రీ హాజరై కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాళోజి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు,ఏసిపి శ్రీహరి,ఆర్ ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్,మెప్మా టిఎంసి రజనీ పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు దొరికితే ఇవ్వగలరు మహమ్మ ద్ దస్తగిర్ విజ్ఞప్తి

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**



సుల్తానాబాద్ పట్టణం స్వప్న కాలనీకి చెందిన మహమ్మద్ దస్తగిర్ తండ్రి ఉస్మాన్ తేదీ 7-9-2025 న సుల్తానాబాద్ బస్టాండ్ నుండి కరీంనగర్ కు ప్రైవేట్ ఇంటర్వ్యూ నిమిత్తం సుల్తానాబాద్ బస్టాండులో బస్సు కొరకు వేచి చూడగా నా యొక్క బ్యాగ్ సుల్తానాబాద్ బస్టాండ్ కుర్చీలో వేసి మర్చిపోయి బస్సు ఎక్కి కరీంనగర్ కు వెళ్ళినానని, చూసుకోగా నా యొక్క సర్టిఫికెట్లు టెన్త్ ఒరిజినల్ ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమోలు బ్యాగులో పోయినావని తెలిపారు. ఒకవేళ ఎవరికైనా దొరికితే నా యొక్క సెల్ నెంబర్ 9032932970కు ఫోన్ చేసి ఇవ్వగలరని కోరారు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో మల్కాపేట రిజర్వాయర్ లోకి నీటి విడుదల

**రెండు పంపులు ఆన్ చేసి నీటిని విడుదల చేసిన అధికారులు**

**నీరు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు ,ప్రజలు**

**కొనరావుపేట: సెప్టెంబర్.09 (ప్రజా జ్యోతి)**



మండలం లోని మల్కాపేట రిజర్వాయర్ లోకి మిడ్ మానేరు నుండి సుమారు 1.5 టీఎంసీ నీటిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో విడుదల చేశారు. నీరు విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు

## మండల పరిషత్ లో ఘనంగా కాళోజి నారాయణ జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాకవి కాళోజి నారాయణ జన్మదిన వేడుకలను మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్రరావు ఎం పి ఓ మహమ్మద్ హాదీ ఏపీఓ మంజుల సూపరింటెంట్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ రంగు రవి జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి టైపిస్టు లక్ష్మణ్ మండల పరిషత్ సిబ్బంది సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు



# కూతురు పుట్టిన రోజు సందర్భంగా స్వాములకు భిక్ష ఏర్పాటు



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 9 :(ప్రజా జ్యోతి)**
మహా పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములకు తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ జూపల్లి వెంకట్ రావు తన కూతురు జూపల్లి సహస్ర పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సహస్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అయ్యప్ప స్వాములు, అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎప్పుడూ వారిపై, వారి కుటుంబం పై ఉండాలని అయ్యప్ప స్వామిని కోరారు.

# పరిసరాలు శుభ్రంతో ఆరోగ్యం

**డాక్టర్ డి శ్రీనివాస్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9**
పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ శ్రీనివాస్ వసతి గృహంలోనివిద్యార్థులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డెన్ సత్యనారాయణ ఏఎన్ఎం సరోజన సిబ్బంది ఉన్నారు.

# పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి)**



పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా హైదరాబాద్ లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నరేందర్ రెడ్డి తో మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన కామారెడ్డిలో జరిగే బహిరంగ సభకు కరీంనగర్ నుండి భారీగా తరలి రావాలని చెప్పారని అన్నారు. కరీంనగర్ లో నాయకులంతా ఒక్క తాటిపై పనిచేయాలని కార్యకర్తలలో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయవద్దని ఎవ్వరికి వారు టికెట్లు మీకే ఇస్తాం అని ఇష్టానుసారంగా ప్రకటించవద్దని ఆవ్యవహారమంతా అధిష్టానం చూసుకుంటుందని చెప్పారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 9)**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన వివిధ రంగాలకు చెందిన సీనియర్ జూనియర్ ఉపాధ్యాయులను మండల మండల అభివృద్ధి అధికారి సత్తయ్య సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణానికి విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని వారి సేవలు యావత్ ప్రపంచం గుర్తించిందని శివుని మూడో కన్ను లాంటిదని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ,మండల విద్యాధికారి కృష్ణ హరి, మనోహరా చారి ,మధుమాలతి, కృష్ణ హరే పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘం బదనానికి కుట్ర

## ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య

**గోదావరిఖని , సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**
సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ను బదనాం చేయడానికి కుట్ర జరుగుతుందని ఆ యూనియన్ అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు పనిగట్టుకుని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మారుపేర్ల సమస్య పరిష్కారం ప్రభుత్వం చేతిలో ఉంటే తమ యూనియన్ ఆఫీస్ ముందు ఆందోళన చేయడం సరైంది కాదన్నారు. విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లను కొన్ని కార్మిక సంఘాలు ఉసిగొల్పి యూనియన్ ఆఫీస్ ముందు ధర్నా చేయించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మారుపేర్లు,విజిలెన్స్ కేసుల కార్మికుల డి సి పెండెంట్ లకు సింగరేణి లో ఉద్యోగాలు కల్పించే సమస్య ఈనాటిది కాదని,తొమ్మిది సంవత్సరాలుగా ఉందన్నారు. వారికి ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటియుసి గత ప్రభుత్వ హయాంలో టిబిజికేఎస్ గుర్తింపు లో ఉన్నప్పుడు డిమాండ్ చేశామని గుర్తు చేశారు. యాజమాన్యం ఇది లీగల్ సమస్య అని పరిష్కారం కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ కు పంపించి ఆరునెలలు గడిచిందని,సమస్య యాజమాన్యం పరిది లో లేదని రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉందని,ముఖ్యమంత్రి బిజీ షెడ్యూల్ వల్ల అపాయింట్మెంట్ దొరకక ఆలస్యం జరుగుతుందన్నారు. ఇందులో యూనియన్ నిర్లక్ష్యం ఏం లేదన్నారు. సమస్య పరిష్కారం అవుతుందని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు సంఘంగా సింగరేణి లో కొత్త గనులు రావడం,లాభాల్లో వాటా ప్రకటించడం,మారుపేర్లు,విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాలు తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు,నాయకులు గౌతం గోవర్ధన్,అక్బర్ అలీ,బి.సుదర్శన్,దాసరి శ్రీనివాస్,బలుసు రవి,అజీం పాషా,బుర్ర భాస్కర్ పాల్గొన్నారు.




# తహసిల్దార్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు

**తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయం**
**తెలంగాణ భాషా పరిరక్షణకు,ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ**
**తహసిల్దార్ జయంత్ కుమార్**



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 9 :(ప్రజాజ్యోతి)**
తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయం అని తంగళ్ళపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్ అన్నారు .కాళోజీ జయంతి వేడుకల సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని,తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని,తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ దినేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# బొప్పాపూర్‌లో వివాహిత ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 9) ఎల్లారెడ్డిపేట మండలం లో రాచర్ల బొప్పాపూర్ కు చెందిన వివాహిత మహిళా ఇరవేణి రమ్య వయసు 30 ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది .భర్త ఇరవేణి కృష్ణా హరి (32) గల్ఫ్ దేశాలలో వలస వెళ్ళాడు వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కష్టాన్ని తీర్చలేకపోయినా ధైర్యం చెప్పే హృదయం మనకుండాలి

## మనసు తోడైతే ప్రతి బాధితుడి హృదయం నిలబెట్టబడుతుంది

**గొల్లపల్లి, సెప్టెంబర్ 09, ప్రజాజ్యోతి**



మనిషి జీవితం అనేది ఒక ప్రవాహంలాంటిది. ఈ ప్రవాహంలో సుఖాలు కష్టాలు రెండూ కలిసే వస్తుంటాయి ఎవరూ శాశ్వతంగా సుఖాలలోనే జీవించలేరు అలాగే ఎవరూ నిరంతరంగా కష్టాలలోనే ఉండలేరు కాలం అనే చక్రం నిరంతరం తిరుగుతూ మనిషిని ఎన్నో పరిస్థితుల్లో పరీక్షిస్తుంది అలాంటి సందర్భాల్లో ఆర్థిక సహాయం అవసరమవుతుంది కానీ అంతకన్నా ముఖ్యమైంది ఒక సానుభూతి చూపు ఒక ధైర్యం ఇచ్చే మాట మనలో చాలా మందికి ఇతరుల కష్టాలను పూర్తిగాతీర్చగల స్తోమత ఉండకపోవచ్చు డబ్బు లేకపోవచ్చు అవకాశాలు లేకపోవచ్చు పరిష్కార మార్గాలు చూపలేమేమో కానీ చేయగలిగేది ఒకటే ఉంది బాధలో ఉన్నవారికి నీతో నేను ఉన్నాను అని చెప్పడం ఆ ఒక్క మాట వారి మనసులో నూతన ధైర్యాన్ని నింపుతుంది కష్టాల్లో తోడుగా నిలిచే మనిషి విలువ అపరిమితమైనది డబ్బు లేకపోయినా ధైర్యం చెప్పగలవాడే నిజమైన మానవతావాది సమాజం నిలబెట్టేది కేవలం ఆర్థిక సహాయం కాదు మానసిక బలం కూడా తల్లి తన పిల్లల కన్నీళ్లు తుడవలేకపోయినా వారిని కౌగిలించుకుని ధైర్యం చెబుతుంది గురువు తన శిష్యుడు విఫలమైనా ప్రోత్సహించి మళ్లీ ప్రయత్నించమని చెబుతాడు స్నేహితుడు తన మిత్రునిబాధనుతగ్గించలేకపోయినా తోడుగా నిలబడి మనోధైర్యం ఇస్తాడు ఇవన్నీ డబ్బుతో కొలవలేని విలువైన సహాయాలు మనుషుల మధ్య బంధాలు స్నేహం అనురాగం ఇవన్నీ ఒకరికొకరు ధైర్యం చెప్పే సందర్భాల్లోనే నిజమైనఅర్థాన్నిసంతరించుకుంటాయి ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు ఒకటి రెండు సానుభూతి మాటలు ఆయన మనసులోని చీకట్లను తొలగించి వెలుగు నింపుతాయి ఆ ధైర్యం వలన ఆయన మళ్లీ లేచి నిలబడతాడు ఎన్నోసార్లు ఒక మంచి మాటే జీవితం మొత్తం మారుస్తుంది సంపన్నుల సహాయం గొప్పదే కానీ సాధారణ వ్యక్తి ఇచ్చే మనసు బలం కూడా అంతే గొప్పది మానవత్వం అంటే కేవలం ధనం పంచడం కాదు హృదయం నుండి వెలువడే ప్రేమసానుభూతి ధైర్యం పంచడమే ధైర్యంగా ఉండుఈ దశ కూడా గడిచిపోతుంది అని చెప్పగలిగితే అదే నిజమైన సహాయంజీవితంలో కష్టాలు తప్పనిసరిగా వస్తాయి వాటిని ఎదుర్కొనే శక్తి మనలోనే ఉంటుంది కానీ ఆ శక్తిని వెలికితీసే ప్రేరణ మన చుట్టూ ఉన్నవారి ధైర్యపూరిత మాటల ద్వారానే వస్తుంది అందుకే మనందరం ఎంతటి స్థాయిలో ఉన్నా సరే సానుభూతి చూపడం మర్చిపోకూడదు మన దగ్గర డబ్బు లేకపోయినా మన మాటలతో ఆశను నింపగలగాలిమనకు స్తోమత లేకపోయినా మనసు ఉంటే మన మాటలతోనే ఇతరుల జీవితాలను నిలబెట్టగలము నిజమైన మానవత్వం అంటే భౌతిక సహాయం కాదుకష్టాల్లో ఉన్నవారిని అర్థం చేసుకుని వారికి ధైర్యం చెప్పడం ఒకరి హృదయంలో ధైర్యం నింపగలిగితే అదే వారికి జీవన ప్రేరణగా మారుతుంది సమాజం ధైర్యాన్ని పంచే హృదయాల ద్వారా ముందుకు సాగుతుంది

**అనంతుల భూమయ్య**
**సామాజిక విశ్లేషకుడు, స్ఫూర్తిదాయక రచయిత**

# 8వ రోజుకు చేరిన అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీత భవన్ లో ప్రముఖ పౌరానికులు మంచిర్యాల వాస్తవ్యులు బ్రహ్మశ్రీ బుర్ర భాస్కర శర్మ చే శ్రీమథ్ అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. 18 పురాణాలను 18 రోజులపాటు రోజుకు ఒక పురాణం చొప్పున 18 రోజులపాటు చెప్ప నున్నట్లు ఆచార్యులు బుర్ర భాస్కర్ శర్మ తెలిపారు. నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధ, ఈ ముగ్గురితోపాటు, ఇంకా కొందరు మహిళలు తోడై శ్రీమద్ అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం నడిపిస్తున్నారు. బుర్ర భాస్కర శర్మ పురాణాలను చెబుతూ ఉంటే, శ్రోతలు రోజుకు 8 గంటల పాటు మంత్ర ముగ్దులై పురాణాన్ని వినడం కనిపిస్తుంది. మాతలు భక్తులచే గీత భవన్ హాలు కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంప రజిని,నార్ల రజిని,పాత రాద,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన సంస్థాన్ బండలింగపూర్ కరాటే విద్యార్థులు

**మెట్ పల్లి, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి ప్రతినిధి :**

రెవెన్యూ గార్డెన్ కరీంనగర్ జిల్లా లో ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో బండలింగపూర్ కు చెందిన 18 మంది కరాటే విద్యార్థులు వివిధ విభాగాల్లో 10 బంగారు పథకాలు, 4 వెండి పథకాలు, 4 కాంస్య పథకాలు గెలుపొందారు. అలాగే అత్యధిక బంగారు పథకాలు సాధించినా నవీన్ మాస్టర్ కరాటే అసోసియేషన్ కు ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ కైవసం చేసుకున్నారు. అనంతరం టోర్నమెంట్ ప్రధాన జడ్జ్ రాజమల్లు మాస్టర్, ఆర్గనైజర్ శ్రీనివాస్ గార్ల చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ జిల్లాల నుండి 400 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, వాగ్దేవి డిగ్రీ కళాశాల చైర్మన్ కృష్ణ డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ శ్రీనివాస్, ప్రభాకర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు నవీన్, విశ్వ తేజ కరాటే విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.




# సుద్దాలలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య

**కొనరావుపేట: సెప్టెంబర్.09(ప్రజా జ్యోతి)**




మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన అలువాల దేవయ్య (55) చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి గతంలో మూడు సార్లు యాక్సిడెంట్ లో కళ్ళు విరిగాయని తద్వారా విపరీతమైన కాళ్ల నొప్పులు రావడంతో ఆస్పత్రిలో వైద్యం చేసిన నొప్పులు తగ్గకపోవడంతో ఆరోగ్యం సహకరించక జీవితంపై విరక్తి చెంది సోమవారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని కొడుకు రాజశేఖర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కొనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేశారు.

# కాళోజీ కృషి మరువలేనిది

## పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 09:**



ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 9,ప్రజాజ్యోతి**



తేదీ:2025 సెప్టెంబర్ 13 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్టాపన

## సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

**మల్లాపూర్ సెప్టెంబర్ 09,ప్రజాజ్యోతి:**
మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో మంగళవారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సేవలాల్ మహారాజ్ ధర్మ గురువు శ్రీ ఆడే ప్రేమ్ మహారాజ్ చేతుల మీదుగా భోగ్ బండర్, ప్రాణప్రతిష్ట జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల గురువు, ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మాన్ని, ఆధ్యాత్మిక, ధార్మిక పరంపరాగతమైన విలువలను, విశిష్టతను హిందువులకు, బంజారాలకు తెలియజేసి వారిని ఉద్ధరింపజేశారని, సాక్షాత్ భగవంతుడే బంజారాలను ఉద్ధరించడానికి సేవాలాల్ మహారాజ్ రూపంలో అవతరించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా గోవింద్ నాయక్ మాజీ సర్పంచ్,అల్ ఇండియా బంజారా సేవ సంఘ్, ఏ ఐ బి యస్ యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు,నునావత్ రాజు టి జి యు యస్ జిల్లా అధ్యక్షులు, నునావత్ గోవింద్ నాయక్, భూక్యా ధర్మ నాయక్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి




శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు దేవ మల్లయ్య, ఎల్లల జలపతి రెడ్డి, తోట శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పాలత-నర్సయ్య, నల్ల బాపు రెడ్డి, కోరుట్ల రాములు, పేటపర్తి లక్ష్మి అశోక్, తిరుపతి, విఠల్ నాయక్,గంగ్య నాయక్, గంగాచంద్, భూక్యా తిరుపతి, మల్లేష్, భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు,రంగులు,మనసు కాలానికి అనుగుణంగా మారుతున్న మానవ అభిరుచి

## ఎసాధారణ నివాసం నుండి సామాజిక ప్రతిష్ట వరకు గోడలపై పూతలు మన సంస్కృతికి ప్రతిబింబం.

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్09,ప్రజాజ్యోతి**
మానవుని జీవితంలో ఇల్లు అనేది అత్యంత ప్రధానమైన స్థలంగా భావించబడుతుంది అది కేవలం ఒక నివాసం మాత్రమే కాదు కుటుంబ బంధాల ప్రతీక భావోద్వేగాల నిలయం ఆత్మాభిమానానికి ప్రతిరూపం సమాజంలో వ్యక్తి స్థాయిని సూచించే గుర్తు కాలక్రమేణ ఇళ్ల నిర్మాణ శైలి మారినట్లే గోడలపై పూతలుగా వేసే రంగులు వాటిపై మానవ అభిరుచులు కూడా విప్లవాత్మక మార్పులకు లోనయ్యాయి ఒకప్పుడు మట్టి, గడ్డి, చెక్క, రాళ్లతో నిర్మించిన గృహాలు సురక్షిత నివాసమే ప్రధాన లక్ష్యంగా ఉండేవి ఆ కాలంలో అందం అనే భావన కన్నా రక్షణ, భద్రత వర్షం గాలులకు ఎదురీదగలిగే స్థిరత్వం ముఖ్యమైంది గోడలకు ప్రత్యేకంగా రంగులు వేసే పద్ధతి ఎక్కువగా లేకపోయినా, దేవాలయ గోడలపై కనిపించే చిత్రకళలు, శిల్పకళలు, గ్రామీణ ఇళ్లలో వేసే రంగవల్లులు మాత్రమే అందానికి ప్రతీకలుగా నిలిచాయి తరువాత పరిశ్రమల యుగం ప్రారంభమయ్యాక ఇటుక సిమెంట్ ఇనుముతో గృహనిర్మాణం విస్తరించింది గోడలకు సున్నపు రంగు వాడకం పెరిగింది తక్కువ ఖర్చుతో ఇంటి శుభ్రతను కాపాడుకోవడం కోసం వైట్ వాష్ అనే పద్ధతి ప్రాచుర్యం పొందింది మధ్యతరగతి ప్రజలు ఇళ్లలో ముఖ్యమైన గదులకు మాత్రమే పసుపు ఆకుపచ్చ వంటి పూతలు వేసేవారు ఈ దశలో ఇంటి శుభ్రత నిలకడ సులభ సంరక్షణ ప్రధాన లక్ష్యాలుగా ఉండేవి ప్రపంచీకరణ ప్రభావం వచ్చాక ఇళ్ల రూపురేఖలే మారిపోయాయి డూప్లెక్స్ విల్లాలు అపార్ట్‌మెంట్లు గ్రేటర్ కమ్యూనిటీలు కొత్తగా ఏర్పడ్డాయిన్ఈ మార్పులు గోడలపై పూతల రూపకల్పనలోనూ విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. వాల్ పేపర్లు అలంకార పూతలు త్రిమితీయ గోడ డిజైన్లు నీరు చొరబడని పూతలు విస్తరించాయి ఒక గదికి ఒకే రంగు కాకుండా మూడ్‌కు అనుగుణంగా పూతలు వేసే పద్ధతి పెరిగింది పడక గదికి ప్రశాంతతను కలిగించే లేత నీలం డ్రాయింగ్ రూమ్‌కు ఉత్సాహాన్నిచ్చే పసుపు పిల్లల గదులకు కార్టూన్ చిత్రాలతో కూడిన రంగులు ఇలా ప్రతిగదిప్రత్యేకతను ప్రతిబింబించేలా మారింది ఇంటి గోడలపై వేసే రంగులు ఇప్పుడు కేవలం అలంకారం మాత్రమే కాదు మనిషి వ్యక్తిత్వాన్ని వ్యక్తపరిచే ఒక భాషగా నిలుస్తున్నాయి. సమాజంలో ఒక



**గుడికందుల రాజేందర్**
**సామాజికవేత్త, మోటివేటర్**

ప్రతిష్టాత్మక స్థాయిని చూపించడానికి కూడా రంగులు వినియోగించబడుతున్నాయి పర్యావరణానికి హితం చేసే పూతలు, ఆరోగ్యానికి హానికరం కాని పదార్థాలతో తయారైన పూతలు సూక్ష్మక్రిములను అడ్డుకునే పూతలు శబ్దాన్ని నిరోధించే పూతలు వాతావరణ మార్పులకు తట్టుకునే పూతలు నేటి వినియోగదారుల ప్రధాన అవసరాలుగా మారాయి ఆరోగ్యంతో కూడిన అందం అనే భావన ఇప్పుడు ప్రతి కుటుంబంలో ప్రాముఖ్యత పొందింది అయితే ఈ రంగుల విప్లవం పెయింట్ల వ్యాపారులకు ఎన్నో కష్టాలను తెచ్చింది. ప్రపంచ బ్రాండ్లు మార్కెట్‌పై ఆధిపత్యం సాధించడంతో చిన్న వ్యాపారులు నిలదొక్కుకోవడం కష్టమవుతోంది వినియోగదారుల అంచనాలు రోజురోజుకూ పెరుగుతుండడంతో సాధారణ పూతలతో వారు సంతృప్తి చెందడం లేదు అంతే కాకుండా ఆన్‌లైన్ విక్రయాలు పెరగడంతో మధ్యవర్తులు, స్థానిక డీలర్ల ఆదాయం తగ్గుతోంది వర్షాకాలం, వేసవి కాలాల్లో డిమాండ్ తగ్గిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మార్కెట్లో నకిలీ ఉత్పత్తులు విస్తరించడం వల్ల వినియోగదారుల విశ్వాసం దెబ్బతింటోంది. ఖరీదైన ఉత్పత్తులను నిల్వ చేయడం చిన్న వ్యాపారులకు కష్టంగా మారింది పెద్ద ప్రాజెక్టుల కోసం అప్పులివ్వాల్సిన పరిస్థితులు ఏర్పడి వ్యాపారులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో ఈ రంగం పచ్చదనం మీద ఆధారపడిన పూతల వైపు, స్మార్ట్ సాంకేతికత కలిగిన పూతల వైపు దారితీస్తుంది వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ప్రత్యేక మిశ్రితాలను తయారు చేసే విధానాలు పెరుగుతాయి.ఇంటీరియర్ డిజైనర్లతో జట్టు కట్టి, ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా కొత్త అవకాశాలు సృష్టించుకోవాల్సిన అవసరంఉందిఇళ్లుకాలానుగుణంగా మారినట్లే వాటి గోడలపై వేసే రంగుల అభిరుచులు కూడా మారాయి ఒకప్పుడు సాధారణ నివాసం మాత్రమే లక్ష్యమైతే ఇప్పుడు ఆత్మసంతృప్తి సామాజిక గుర్తింపు ప్రధానంగా మారాయి ఈ మార్పులు వ్యాపారులకు కొత్త సవాళ్లు తెచ్చినా అదే సమయంలో కొత్త అవకాశాలను కూడా తెచ్చాయి గోడల రంగులు కేవలం అలంకారం మాత్రమే కాదుమన జీవన శైలికి ప్రతిబింబం అందుకే ఈ రంగం కేవలం వాణిజ్యం కాకుండా, మనిషి జీవితాన్ని తీర్చిదిద్దే భాగంగా మారింది.

### మున్సిపల్ కార్యాలయంలో
# కాళోజి జయంతి వేడుకలు

**మెట్ పల్లి, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి ప్రతినిధి:**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష,యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల టౌన్ 3 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 09,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంకై 11 కేవి గాంధీ నగర్ ఫీడర్ పై చెట్ల కొమ్మల తీసివేసే క్రమంలో తీన్ కని చౌరస్తా,పెద్ద మసీదు, కటికే వాడ ,మంచి నీళ్ళ బావి,ఇస్లాంపుర, గాంధీనగర్, తెనుగువాడ,దగ్గులమ్మ గుడి,ఉస్మాన్ పుర, మహబూబ్, రహ్మత్ పుర,జెండా మైల,ప్యారా బాయ్, గోరేమియా, ఖిలా గడ్డ తులసి నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా లో బుధవారం 2025 సెప్టెంబర్ 10 రోజున ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంది. కావున వినియోగదారులు గమనించి సహకరించ గలరు అని డివిజనల్ ఇంజినీర్ కె. గంగారం తెలిపారు.
%ళి6:50 జూఎ, 9/9/2025ర ం91 97014 05710: జుచీణ

# తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం

### జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.

**జగిత్యాల,సెప్టెంబర్ 09,ప్రజాజ్యోతి**



టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.గ్రూప్ వన్ ఎగ్జామ్ రద్దు చేయడం ఆహ్వానించ దగ్గ పరిణామామని,ఎగ్జామ్ రద్దు చేసి రీ ఎగ్జామ్ నిర్వహించాలని గతంలోనే బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారని ఈ సందర్భంగా అన్నారు. హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని ఇది ముమ్మాటికి గ్రూప్ ఫన్ బాధితుల అలుపెరుగని పోరాటానికి దక్కిన గెలుపు అని అన్నారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన రాహుల్ గాంధీ రాజ్యాంగన్నీ చేతిలో పట్టుకొని అశోక్ నగర్ లో నిరుద్యోగులకు హామీ ఇచ్చారు కానీ రెండేళ్లలో ఒక కొత్త ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఇకనైనా పారదర్శకంగా ఎగ్జామ్స్ నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.

# శ్రీమద్భగవద్గీత శిక్షణ తరగతులు ప్రారంభం

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణం విద్యానగర్ లోని ఎడ్లంగడి రామాలయం లో శ్రీమద్భగవద్గీత గీతా శిక్షణ తరగతులు మంగళవారం రోజున గాయత్రీ పరివార్ నిర్వాహకులు వేముల రాంరెడ్డి ప్రారంభించారు. మాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్. సురేందర్, ధర్మకర్త డా: వేణుగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు రంజిత్ కుమార్ ఆచార్య, వికాస తరంగిని పొట్లపెల్లి జమున నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్ మరియు మెడికల్ క్యాంపు

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):** నగరంలోని దేశాయిపేట పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం డాక్టర్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్ మరియు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే రోగ నిర్ధారణ చేసి సరియైన చికిత్సలు అందించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలకు అందుబాటులో లేని వైద్యమునకు ప్రభుత్వ ఉన్నత దవాఖానకు రెఫర్ చేయడం జరిగినది. డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మెడికల్ క్యాంపు ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము విద్యార్థినీ విద్యార్థులు దేశ సంపద వీరంతా ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అన్ని రంగాలలో రాణిస్తుందని అన్నారు. అందుకొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మాతా శిశు సంరక్షణకు విద్యార్థిని విద్యార్థులకు వినూతనమైన పౌష్టిక ఆహార కార్యక్రమమును ప్రవేశపెట్టి అందించడం జరుగుతుంది. ఇందులో ప్రధానంగా పోషణ్ అభియాన్ పథకం కౌమార బాల బాలికలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం లోపం లేకుండా చేయడం ప్రధాన ఉద్దేశం పోషక విలువలు ఉన్న ఆహార వస్తువులపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. దీనికోసం ఆశా, ఆరోగ్య, అంగన్వాడీ కార్యకర్తలు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. వారి యొక్క టాక్ ,టెస్ట్, ట్రీట్ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపినారు. జిల్లా కలెక్టర్ సత్య శారద వినూత్నమైన ఆలోచనలతో వరంగల్ జిల్లాలో కిషోర్ రక్ష కార్యక్రమమును ప్రవేశపెట్టి అన్ని పాఠశాలలలో వసతి గృహాలలోని విద్యార్థినీ విద్యార్థులను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



ద్వారా స్క్రీనింగ్ చేసి వ్యాధులను గుర్తించి తగు చికిత్సలు అందించాలని ఆదేశించినారు. వారి ఆదేశ ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లాలోని అన్ని పాఠశాలల్లో వసతి గృహాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి ఈ కార్యక్రమము నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులు వారి ఆరోగ్య సమస్యలను వివరించినట్లయితే వారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించబడునని అన్నారు. విద్యార్థులలో రక్తహీనత లోపం ఉండడం వలన వారు శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లేక వారి మనోవికాసము ప్రగతి వైపు లేకపోవడం నష్టం జరుగుతుందని అట్టి వారిని గుర్తించి వారికి అందించవలసిన పౌష్టిక ఆహారమును గురించి వివరించి అందుబాటులో ఉన్న పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిటి కోర్నేల్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి

**వాజేడు, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రఖ్యాత రచయిత, కవి కాళోజీ నారాయణరావు 111వ జయంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాజేడు మండల విద్యాధికారి(ఎంఈఓ) తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ మాండలిక భాష కోసం చేసిన కృషిని తెలియజేశారు. కాళోజీ పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని, కాళోజీ లాంటి మనస్తత్వం కలిగిన వ్యక్తులు అరుదుగా ఉంటారని, తెలంగాణలో భాష, సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ నుండి రాష్ట్రస్థాయిలో కాళోజీ సాహిత్య పురస్కారాన్ని ప్రధానం చేస్తారని, మరణంలో సైతం జీవించి ఉన్న వ్యక్తి కాళోజీ నారాయణరావు అని, కాళోజీ మరణించిన తర్వాత తన శరీరాన్ని వైద్య కళాశాలకు అందించిన ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎంఈఓ



తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాళోజీ చేసిన సమాజసేవను గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో, నిజాం వ్యతిరేక ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజీ నారాయణరావు చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. అప్పుడున్న సమైక్య పాలకులకు వ్యతిరేకంగా ఆయన రాసిన కవిత్వాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, మల్లయ్య, వెంకటరమణి, ఆనంద్, శ్రీకాంత్, కుమార్ బాబు, కంచు ప్రభాకర్, రాజేష్ షిండే, వస్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**నెక్కొండ, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి మండలంలోని రైతులకు యూరియా పంపిణీ ఈ రోజు నుండి ప్రారంభమైంది. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పాక్స్) ద్వారా రైతులకు యూరియాను పంపిణీ చేయనున్నారు. యూరియా **పంపిణీ కోసం కేటాయించిన గ్రామాల వివరాలు కింద ఇవ్వబడ్డాయి:** నెక్కొండ పాక్స్: నెక్కొండ, పనికెర, పత్తిపాక, పెద్దకోర్పోలు, గుండ్రపల్లి, అప్పలరావుపేట గ్రామాలకు. నెక్కొండ పాక్స్ బ్రాంచ్ దీక్షకుంట: దీక్షకుంట, ముదిగొండ,



సీతారాంపూర్ గ్రామాలకు. రెడ్లవాడ పాక్స్: రెడ్లవాడ, గొట్లకొండ, సాయిరెడ్డిపల్లి గ్రామాలకు. పాక్స్ రెడ్లవాడ బ్రాంచ్ తోపనపల్లి: తోపనపల్లి, బొల్లికొండ, అలంకానిపేట, వెంకటాపూర్ గ్రామాలకు. పాక్స్ చంద్రుగొండ: చంద్రుగొండ రెవెన్యూ గ్రామానికి. పాక్స్ సూరిపల్లి: సూరిపల్లి, చిన్న కోర్పోలు, నాగారం గ్రామాలకు. యూరియా కోసం వచ్చే రైతులు తప్పనిసరిగా తమతో పాటు పంటల ఆరోగ్య దీపిక ఎరువుల కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. కార్డు లేని రైతులకు యూరియా ఇవ్వబడదని తెలిపారు. మండలంలోని రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి



**మెట్ పల్లి, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మండలంలోని మేడిపల్లి ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో తెలుగు పదాలు, కవుల జీవిత విశేషాలతో చార్టుల ప్రదర్శన, విద్యార్థులకు తెలుగు క్విజ్, కాళోజి జీవితంపై వ్యాసరచన పోటీ, తెలంగాణ భాష గొప్పతనం పై ఉపన్యాస పోటీ, పద్యాల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఔన్నత్యం పై కృషి చేస్తున్న తెలుగు పండితులు సొప్పరి శ్రీనివాస్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానం చేశారు. ఈ జయంతి సందర్భంగా పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సి.హెచ్ నాగమణి ,ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మలత,నాగన్న, జ్యోతి, భీమన్న,లక్ష్మి,సొప్పరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని వారి ఛాంబర్ లో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనకబడిన ప్రజలు నివాస ప్రాంతాల అభివృద్ధి కి రోడ్లు మరియు సంఘ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాల కు,ఎస్సీ, ఎస్టీ తాండాల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .సానుకూలంగా స్పందించిన మంత్రి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు మిత్రుల సన్మానం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 9:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం యు.పి.ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు, తోట రాజేందర్ సోమవారం రోజు జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ సన్మాన కార్యక్రమంలో, మహా ముత్తారం మండలం నుండి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైనందుకు, జిల్లా కేంద్రంలోని మిత్రులందరు రాజేందర్ ను బొకేలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.